జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైన సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com



# త్యాగధనులకు.. ఈ నీరునా?

- మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నీటిలో పురుగులు
- నిర్వాసితుల్లో భయాందోళన
- బిందె నీటిలోనే నాలుగైదు పురుగులు అనారోగ్యంపై ఆందోళన
- వర్షపు ముంపుతో మరోవైపు అవస్థలు
- అధికారులు తక్షణమే స్పందించాలని నిర్వాసితుల వేడుకోలు

*(సంతబొమ్మాళి)*

మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి తమ భూములు, ఇళ్లు, జీవనాధారాలను త్యాగం చేసి సర్వస్వం కోల్పోయిన మూలపేట-విప్పచర్లకం గ్రామాల నిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో తాగునీటి సమస్య ఆందోళన కలిగిస్తోంది. కాలనీలోని వాటర్ ట్యాంక్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిలో శనివారం పురుగులు కనిపించడంతో నిర్వాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

నిర్వాసితుల కథనం ప్రకారం.. ఒక బిందె నీటిని పట్టకుండేసే నాలుగైదు పురుగులు కనిపిస్తున్నాయని వారు తెలిపారు. ట్యాంకులో పరిస్థితి ఎలా ఉందో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఈ నీటిని ఎంతమంది తాగారో, దీంతో ఎవరి ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం పడిందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటిలో పురుగులు కనిపిస్తున్న విషయాన్ని అధికారులు అత్యవసరంగా పరిశీలించి, నీటి నాణ్యతపై పరీక్షలు నిర్వహించాలని వారు కోరు తున్నారు. మూలపేట పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి తమ భూములను, ఇళ్లను వదులుకు న్నామని నిర్వాసితులు పేర్కొంటున్నారు. పోర్టు కోసం త్యాగాలు చేసిన తమకు కనీసం సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వం, అధికారుల బాధ్యత అని గుర్తు చేస్తున్నారు. తాగు నీటిలో పురుగులు కనిపించే పరిస్థితి రావడం తమకు తీవ్ర ఆవేదన కలిగిస్తోందని తెలిపారు. ఇదిలా ఉండగా ఇదేమీ కురిసిన భారీ వర్షాలకు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మెట్టూ ముంపునకు గురైం దని నిర్వాసితులు వాపోతున్నారు. ఒకవైపు ముంపు సమస్య మరోవైపు తాగునీటిలో పురుగులు కనిపించడం తమను మరింత ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. కాలనీలో మౌలిక మనుల సమస్యలను పరిష్కరించడంతో పాటు తాగునీటి విషయంలో తాత్కాల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తాగు నీటిలో పురుగులు కనిపించిన విషయాన్ని అధికారులు తేలిగ్గా తీసుకోకుండా వెంటనే ట్యాంకును పరిశీలించి, నీటి నమూనా లను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని నిర్వాసితులు కోరుతున్నారు.

అవసరమైతే ట్యాంకును శుభ్రపరిచి, సురక్షిత మైన తాగునీటిని ప్రత్యామ్నాయంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు ఆనారోగ్యం బారిన పడిన తర్వాత స్పందించే పరిస్థితి రాకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

SBI
Punjab National Bank
Bank of Baroda
Canara Bank Sagar Talks
Union Bank of India
Bank of India
Indian Bank
Central Bank of India
Indian Overseas Bank
UCO BANK
Bank of Maharashtra
Punjab & Sind Bank

# నేడు పనిచేస్తాయ్

- బ్యాంకుల సేవలను వినియోగించుకోండి
- ఖాతాదారులకు ఎల్డీఎం శ్రీనివాసరావు సూచన

**శ్రీకాకుళం, సెప్టెంబరు 26(జర్నా):** ఈ నెల 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె కారణంగా వినియోగదారుల సేవలకు అంతరాయం కలగనుందటంతో ప్రజల సౌకర్యార్థం ఈ నెల27న(ఆదివారం) జిల్లాలోని అన్ని బ్యాంకులు సాధారణ పనివేళల మారిగానే పనిచేస్తాయని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ బ్యాంక్‌తో ఆసోసియేషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశములతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రజలు, ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నగదు ఉపసంహరణలు, చెక్కులు, రుణాలు, ఇతర అత్యవసర బ్యాంకింగ్ పనులను ఆదివారమే పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమ్మె రోజుల్లో అత్యవసర పరిస్థితుల్లో కొన్ని పరిమిత సేవలు మాత్రమే బిజినస్ కరస్పాండెంట్ పాయింట్ల ద్వారా అందుబాటులో ఉంటాయని వివరించారు. ఖాతాదారులు ఇబ్బందులు పడకుండా యానోబ, డిజిటల్ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వాట్సాప్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. సమ్మె కారాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సహక రించాలని ఆయన కోరారు.

## ముంపు పాలాల్లో నీటిని..

# తొలగించండి

- పంట నష్టాన్ని నివారించండి - ఎరువుల సరఫరాకు జాబితాలు సిద్ధం చేయాలి
- తాగునీటి నాణ్యతా పరీక్షలు పూర్తి చేయాలి - దెబ్బతిన్న రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలి - సీజనల్ వ్యాధులు ప్రబలనివ్వొద్దు - పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి
- అధికారులకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్ ఆదేశం

**శ్రీకాకుళం, సెప్టెంబరు 26(జర్నా):** వరద ముంపు నకు గురైన పాలాల్లో పేరుకుపోయిన నీటిని తక్షణమే బయటకు పంపి, నీరు దిగువకు వెళ్లే మార్గాల్లో ఉన్న ఆటంకాలను తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో శనివారం నిర్వ హించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. వరద ప్రభావిత రైతుల విపరాలను నమోదు చేసి, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం వారికి అవసరమైన యూరియా, పొటాష్ ఎరువులను అందిం చేందుకు జాబితాలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నివాస ప్రాంతాలు, ఇళ్లలోకి చేరిన బురదను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయించాలని పారిశుద్ధ్య అధికా రులను పిలుపునిచ్చారు. నీటి పైప్‌లైన్లు మునిగి పోయిన ప్రాంతాల్లో నీటి నాణ్యతా పరీక్షలు పూర్తి చేసి, స్వచ్ఛత ధ్రువీకరణ పొందిన తర్వాతే తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని సూచించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులపై ఉన్న గుంత లను పూడ్చి, వాహనాలా రాకపోకలను పునరుద్ధరించా లని కలెక్టర్ స్పష్టం చేశారు. నివాస ప్రాంతాలతో పాటు వ్యవసాయ ఫీడర్లకు ఆదివారం మధ్యాహ్నాని కల్లా విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరించాలని ఆదేశించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, బయటి ఆహార పదార్థాలు తినకూడదని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కలిగ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారు లతో సమన్వయం చేసుకుంటూ పూర్తిస్థాయి లక్ష్య పంట నష్టాల నివేదికను సత్వరమే సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌ను ఆదేశించారు.

## ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువత

# సద్వినియోగం చేసుకోవాలి

-కలెక్టర్ స్వప్నిల్ దినకర్

**శ్రీకాకుళం, సెప్టెంబరు 26(జర్నా):** రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డులో భాగంగా 'కౌశలం' ద్వారా నిర్వహి స్తున్న ఉద్యోగ మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. స్థానిక అరసవల్లి క్రాస్ రోడ్స్ సమీపంలో, 80 అడుగుల రోడ్డులోని గీతం డిగ్రీ కళాశాలలో ఈ నెల 28వ తేదీ (సోమవారం) ఉదయం 8:30 గంటల నుంచి ఈ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఫైబర్ ఇండియా - ఎన్.టి.టి.ఎఫ్. మెకానిక్స్ సంస్థ ప్రతిభగలవారి హోదా అర్హతల ఆధారంగా ఎంపిక చేస్తారని, ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2,08,200 నుంచి రూ.2,21,040 వరకు ఉంటుందని స్పష్టం చేశారు.

ఐటీఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసి, సమీప సమయంలో 22 ఏళ్ళ నిండిన అభ్యర్థులు ఈ మేళాకు హాజరుకావచ్చని కలెక్టర్ వివరించారు. మోటార్ మెకానిక్ మెకానిక్, ఫిట్టర్, టర్నర్, మెషి నిస్ట్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రా నిక్స్, టెక్నిషియన్ మెకాట్రానిక్స్, మెయింటెనెన్స్ మెకానిక్, ఆర్.ఎ.సి. (రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్), టి.డి.ఎం. (టూల్ అండ్ డై మేకర్) ట్రేడ్స్ కలిగిన వారు అర్హులని తెలిపారు. ఎలుపంటి పూర్వ అనుభవం లేని (ఫ్రెషర్స్) కూడా ఈ నియామ క ప్రక్రియలో పాల్గొనవచ్చని సూచించారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు హాలు బోనస్, క్యాంటీన్, ఉచిత రవాణా సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

## రిజిస్ట్రేషన్లకు 27నే చలానాలు చెల్లించాలి

-28,29,30 తేదీల్లో యథావిధిగా రిజిస్ట్రేషన్లు

-సబ్ రిజిస్ట్రార్ రఘురాంపండా

**మందస, సెప్టెంబరు 26(జర్నా):** రిజిస్ట్రేషన్ కక్షి దారులు ఈ నెల 27నే చలానాలు బ్యాంకులో చెల్లిం చాలని మందస సబ్ రిజిస్ట్రార్ రఘురాంపండా తెలిపారు. మందసలో శనివారం ఆయన మాట్లా డుతూ తమిల 28, 29, 30తేదీల్లో బ్యాంకుల సమ్మె నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా సూచించారు. అదివా రం నాడే ముందస్తుగా చలానాలు చెల్లించుకోవడం ద్వారా బ్యాంకు సమ్మె రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రి యకు ఎలాంటి అంతరాయం కలగకుండా సహక రించాలని కోరారు. కక్షిదారులు ఈ విషయాన్ని గమనించి, తగిన విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఆర్‌ఓబీ పనులు వేగవంతం చేయాలి

- నాణ్యతలో రాజీ వద్దు.. -
- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస, సెప్టెంబరు 26 (జర్నా):** పలాసలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి అధికారులతో కలిసి పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన, ప్రస్తుతం జరుగుతున్న, తదుపర చేపట్టాల్సిన పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ "పలాస పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రజలు రాకపోకలకు ఎంతో సౌలభ్యం కలుగుతుంది, పట్టణంలో ట్రాఫిక్ సమస్యను కూడా కొంతమేర పరిష్కారం లభిస్తుందన్నారు. పనులో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశ మేర యింతో పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పరిష్కరించుకోవాలని సూచించారు. "పనులు వేగంగా జరుగు తున్నాయనే పేరుతో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నిర్మాణంలో నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రజాభద్రతతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు నాణ్యతగా, పటిష్ఠంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఆర్ఓబీ నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు, పాం దారులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు.

నిర్మాణ ప్రాంతంలో అవసరమైన హెచ్చరిక బోర్డులు, రక్షణ చర్యలు ఏర్పాటు చేసి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు తాత్కాలికంగా ఎదురయ్యే అసౌకర్యాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. నిర్మాణ పనులు జరిగే ప్రాంతంలో వాహనాల రాకపోకలు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పనుల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఎదైన సమస్య తలెత్తితే వెంటనే దా దృష్టికి తీసుకురావాలని గౌతు శిరీష అన్నారు. రైల్వే ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే పనులను మరింత వేగంగా పూర్తి చేయవచ్చని ఆమె తెలిపారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కీలక ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని గౌతు శిరీష స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైస్సార్సీపీ అనుబంధ విభాగాల్లో

# పలువురి నియామకం

- -జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా ఉప్పాడ విజయ్‌కుమార్ రెడ్డి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 26 (జర్నా):** జిల్లా వైస్సార్సీపీ అనుబంధ విభాగాలకు సంబంధించి పలువురిని నియమించారు. జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడిగా ఇచ్ఛాపురానికి చెందిన ఉప్పాడ విజయ్‌కుమార్‌రెడ్డిని నియమి తులయ్యారు. ఈయన ఎంఎస్ వైస్ చైర్మన్, దివంగత ఉప్పాడ దివాలా రెడ్డి కుమారుడు. గతంలో కంచిలి మండల ఎంఎంటీగా పనిచేశారు. తనను నియమించిన పార్టీ అధ్యక్షుడు వైసీపీ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా నేతలకు, నియోజకవర్గ సమన్వయకర్త సాధి శ్వాస ప్రసాద్ రెడ్డి, ఇతర నాయకులకు ఆయన దన్యవాదాలు తెలిపారు. పార్టీ ఇచ్చిన పదవిని బాధ్యతతో నెరవేర్చుతానని చెప్పారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ మేధావుల సంఘం అధ్యక్షుడిగా కట్టా సూర్యప్రకాష్ రావు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడిగా సాలిన గాంధీ యాదవ్, జిల్లా వైస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ కెళ్ల టర్గీల కోట మోహన్ రావు, నియోజకవర్గ ఉద్యోగుల పెన్షనర్ల వింగ్ అధ్యక్షుడిగా దుంగ రామయ్యను నియ మించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## యువకుల శ్రమదానం

**సంతకవిటి మండలం, సెప్టెంబరు 26 (వార్త):** ఎవరో వస్తారు..ఏదో చేస్తారని చూడకుండా యువకులు శనివారం శ్రమదానం చేపట్టారు. తాగునీరు కొళాయి చుట్టూ రోజుల తరబడి మురికి నీరు నిల్వ ఉండడం, మరోవంక ముక్కైరలలో అల్లుకుపోవడంతో విష సర్పాలకు నిలయంగా మారింది. దీనిపై పలుమార్లు పంచాయితీ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో యువకులే నడుం బిగించారు. మురుగు నీటిని, ముళ్ల పొదలను తొలగించి, బ్లీచింగ్ చల్లి శుభ్రపరిచారు.

## తల్లీ, శిశు ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

**మందస, సెప్టెంబరు 26(వార్త):** తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణే బేబీఫీడ్స్ ధ్యేయమని, అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని బేబీఫీడ్స్ సీఈఓ, పి.శరణు అన్నారు. బుధంతి, చిన్నబరంపురం, సాబకోట అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ ఉత్పాదనాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్ఠం చేశామన్నారు. ఆరోగ్య తనిఖీలు, లబ్ధిదారులకు అవగాహన సదస్సులు, సికిల్ సెల్ వ్యాధి గురించి, టీబీ, మలేరియా, ఎనీమియా, తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణ, పుట్టుక సంరక్షణ తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆయుశ్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతం స్కూల్ విద్యార్థులకు కంటి పరీక్షలు

**మందస, సెప్టెంబరు 26(వార్త):** జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పంచుపరంలోని గీతం హైస్కూల్ విద్యార్థులకు శనివారం కంటి పరీక్షలు నిర్వహించారు. 287మంది విద్యార్థులకు మందస మండల నేత్ర వైద్య సహాయాధికారి రోజంకి వెంకటరమణ ఈ పరీక్షలు జరిపారు. అనంతరం కంటి వ్యాధులు, నేత్ర సంరక్షణపై వారికి అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్‌లో కలిగే సమస్యలు తెలిపారు. 20మంది విద్యార్థులకు కళ్లద్దాలు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీదేవి, ఆశా వర్కర్లు భారతి, కోమలకుమారి, సూర్యనారాయణ, జయరాం పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్‌ల పంపిణీ

**పాతపట్నం, సెప్టెంబరు 26(వార్త):** రౌతులక్ష్మీపురం గ్రామానికి చెందిన కిశోర తిరుపతిరావు, యర్ర తేజేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మామిడి గోవిందరావును విస్సునిందుకోగా,వారికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించారు. కిశోర తిరుపతిరావుకు రూ.53,234లు, యర్ర తేజేశ్వరరావుకు రూ.34,900లు మంజూరు కాగా, చెక్‌లను..క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపరలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆంగ్ల ఉపాధ్యాయులకు సన్మానం

**పాతపట్నం, సెప్టెంబరు 26(వార్త):** నేడే పరమార్థంగా భావించి విద్యాబోధన సాగిస్తున్న ఉపాధ్యాయులు ఎల్లవేళలా సమాజానికి ఆదర్శప్రాయులని పీఎం ఫీజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సనపల పైకుంఠరావు అన్నారు. బెలికి 30 మంది ఉపాధ్యాయులకు ఆర్గంలో తీర్చుదునిచ్చి వారికి పిజియారికి కాకుకునైన ఆంగ్ల ఉపాధ్యాయుల కొల్లి లక్ష్మీనారాయణ, వి.వి.రమణకు ఎంఎల్-2 తిరుమలరావు, ఉపాధ్యాయుడు నల్ల ఆరక రామారావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటి, రమణి, గీతాంజలి, సుభాషిని, సాయిశ్రీ, నిల్లంధి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడు శివ కుటుంబానికి పిఏ పరామర్శ

**పెరియాపట్టి, సెప్టెంబరు 26 (వార్త):** పెరియాపట్టి గ్రామానికి చెందిన సవర శివ అనే యువకుడు ఇటీవల టెక్నికల్ టెస్ట్ పీకిన మృత చెందిన నేపథ్యంలో వారం రోజుల సీఈంటీ ఐటీఏ పీఏ పవర్ సప్లిమ్లో జగన్నాథ్ జి కుటుంబీలను ఓదార్చి, జరిగిన ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి పరిహారం , సహ సహకారాలు సక్రాలలో అందేలా చూస్తామని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించే విషయంలో దర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట తహశీల్దార్, ఎంపీటీఓ, ఐటీఓ అధికారులు ఉన్నారు.

# డీఎస్సీ స్కామ్‌పై .. సీబీఐ విచారణ జరపాలి

**- మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి**

**-- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**

**పాలమ్పేట, సెప్టెంబరు 26(వార్త):** డీఎస్సీ-2025 నియామక ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై తక్షణమే కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధారాలతో సహా డీఎస్సీ అక్రమాలను బట్టబయలు చేయడంతో ప్రభుత్వం ఇరకాటంలో పడేసాయిందన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి పదవి మిరిట్ సాధించిన నిరుద్యోగ అభ్యర్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా డీఎస్సీ పరీక్షల ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే అధికారి చేతిలో పెట్టిన విషయాన్ని మంత్రి లోకేష్ స్వయంగా అంగీకరించారని ఆమె గుర్తు చేశారు. డీఎస్సీ అక్రమాలపై ప్రత్యేక్షంగా రాష్ట్రంలో శాంతియుతంగా నిరసనలు, ర్యాలీలు తెలిపే హక్కు కూడా నిరుద్యోగులకు లేకుండా చేస్తున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. డీఎస్సీ ప్రక్రియ అరంభం నుంచే అక్రమాలు జరుగుతున్నాయని వైఎస్సార్సీపీ హెచ్చరిస్తూనే ఉందని, ఈ స్కామ్ మెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీయాలంటే సీబీఐ విచారణే శరణ్యమని స్పష్టం చేశారు. అర్హుడైన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తూ, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన వారి లోకేష్ మంత్రిగా కొనసాగే అర్హత లేదని, తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఢిల్లీ నిర్బంధాలను ఖండించాలి

**పలాస, సెప్టెంబరు 26(వార్త):** ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించి, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ప్రజా స్వామ్యవాదులు, ప్రతిపక్ష నాయకులు, విద్యార్థులు, పౌరసమాజ ప్రతినిధులు చేపట్టిన నిరసనలను అడ్డుకోవడం, నాయకులను నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మర్లల రామారావతి మండిస్తుంది. అక్టోబరు 2 నరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కాకీబగ్గ గాంధీ విగ్రహం వద్ద శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు, రాజకీయ పార్టీలు, పౌరసమాజం లేవనెత్తుతున్న సందేహాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయతంగా అందోళన చేస్తున్న నాయకులు, విద్యార్థులు, పౌరసమాజ ప్రతినిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) నాయకుడు కుత్తు లోకనాథం, ఎఐసీసీటీయూ జిల్లా నాయకుడు కుత్తు దుర్యుత్, పిన్నింటి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకుడు పోతనపల్లి అప్పారావు, ఆర్‌పీఐ జిల్లా నాయ కుడు మర్లల కైలాస్, కార్మిక సంఘ నాయకులు మామిడి వెంక ట్రావు, మర్లల పాపారావు, కోనారి వర్మ వల్లభరావు, నెయ్యల రామకృష్ణ, త్రీవ తరిదారులు పాల్గొన్నారు.

## సమయానికి రాలేరా?

**-కిడ్నీ ఆసుపత్రిలో విధులకు వైద్యుల ఆలస్యంపై ఎమ్మెల్యే శిరీష ఆగ్రహం**

**- రోగులను గంటల తరబడి వేచిచూడిస్తే ఉపేక్షించేది లేదు -సమయపాలన తప్పనిసరిగా పాటించాలని స్పష్టీకరణ**

**పలాస, సెప్టెంబరు 26 (వార్త):** ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్యసేవలందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేదని పలాస ఎమ్మెల్యే గొతు శిరీష స్పష్టం చేశారు. వైద్యులు నిర్దేశ సమయానికి విధులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రోగులను వైద్యులు కోసం గంటల తరబడి వేచిచూసే పరిస్థితి ఏర్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని పలాస కిడ్నీ రీసర్చ్ ఆసుపత్రిని శనివారం ఉదయం ఎమ్మెల్యే గొతు శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలైనా కొందరు వైద్యులు విధులకు హాజరుకాకపోవడాన్ని గుర్తించి సిబ్బందిని ఏవరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు హాజరు, రోగులకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణపై ఆరా తీశారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులే రాలామదిన దూర ప్రాంతాల నుంచి వస్తుంటారని, వారికి వైద్యులు కోసం ఎక్కువసేపు నిరీక్షించే పరిస్థితి ఉండకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై సామాన్యులకు నమ్మకం పెరగాలంటే వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని సూచించారు. విధులకు ఆలస్యంగా హాజరవుతున్న వైద్యులు, సిబ్బంది వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశ సమయానికి ఎవరు విధులకు హాజరుకాలేదనే అంశంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తనకు అందించాలని సూచించారు. అనంతరం రోగులను వైద్య సేవలు ఎలాగో అందుకున్నాయో ఆరా తీశారు.

## ఆర్నబ్ తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

**-తక్షణమే పంట నష్టం అంచనా వేయాలి**

**- పరిహారం అందించాలి**

**-తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**

**-అర్జీదోకు ఏపికేఎంఎస్ వినతి**

**పలాస, సెప్టెంబరు 26 (వార్త):** అర్నబ్ తుపాను ప్రభావంతో జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు గొరకల బాలకృష్ణ కోరారు. వ్యవసాయ, ఉద్యాన పన, మత్స్య, పౌరుక పనుల రంగాల్లో జరిగిన నష్టాన్ని నమగ్రంగా అంచనా వేసి బాధితులకు తక్షణ సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పలాస అర్జీదోకు కార్యాలయంలో సంబంధిత అధికారులకు సంఘం జిల్లా కార్యవర్గం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో జిల్లాలో సుమారు 30 వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు వరద నీటిలో చిక్కుకున్నాయని, 26 మందులబల్లిని 307 గ్రామాల్లో 7,813 హెక్టార్లకు పైగా పంటలకు దెబ్బతిన్నట్లు తెలిపారు. వేతికార్నీ దశలో ఉన్న వరి పంట సుమారు 7,259 హెక్టార్లలో నీటమునిగిందన్నారు. సంకటమ్మాళి మందలంలోనే 2,903 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. పోలాకి, జి.సిగడాం, ఇచ్చాపురం, జలుమూరు, బూర్జ, సరసన్నపేట తదితర మందలాల్లోనూ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. తడుదురుగాలులకు అరటి, కూరగాయలతోపాటు ఇతర ఉద్యానవన పంటలు నేలకొరిగాయని, రైతులకు పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ నష్టాన్ని నమోదు చేయాలని బాలకృష్ణ కోరారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనలను తక్షణమే తిన పునరుద్ధరించాలని కోరారు. వేలకు వెళ్లలేని రోజులకు మత్స్యకారులకు ప్రత్యేక తమవాధార భృతి లేదా రేషన్ సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంకల మార్కదారావు, ఉపాధ్యక్షుడు మామిడి బీమారావు, కార్యదర్శి ఆర్.మార్కదారావు, కార్యవర్గ సభ్యు లు జె.అప్పయ్య, లండ వల్లభరావు, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు బదకల తళ్ళపమ్మ పాల్గొన్నారు.



## పలాసలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి

**-నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్, డిజిటల్ లైబ్రరీ కల్పించాలి**

**- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి**

**-వైసీపీ నాయకుడు బమ్మిడి సంతోష్‌కుమార్ డిమాండ్**

**పలాస, సెప్టెంబరు 26 (వార్త):** నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు పలాసలో నియోజకవర్గ స్థాయి బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని పలాస వైసీపీ నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు బమ్మిడి సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్, ఏపీఎస్సీ తదితర పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు స్థానికంగా అవసరమైన శిక్షణ, గ్రంథాలయ, అధ్యయన సదుపాయాలు అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు ఇతర పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువత నగరాలకు వెళ్లి కోచింగ్ తీసుకునే ఆర్థిక స్తోమత లేక అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో నాణ్యమైన కోచింగ్, ప్రామాణికమైన స్టడీ మెటీరియల్, ప్రశాంతమైన అధ్యయన వాతావరణం ఎంతో అవసరమని సంతోష్‌కుమార్ తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో కోచింగ్ పొందేందుకు వెళ్లడం వల్ల విద్యార్థులపై ప్రయాణం, వసతి, కోచింగ్ ఫీజుల రూపంలో అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. స్థానికంగానే ఉచిత శిక్షణ అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

## చల్లవానిపేటలో రూ.19,700కు వినాయక లడ్డూ వేలం

**ఆలమూరు, సెప్టెంబరు 26 (వార్త):** చల్లవానిపేటలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం వినాయక విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి లడ్డూను వేలం చేశారు. జిల్లాల బాల గోవిందరు రూ.19,700కు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సంం ర్భంగా భక్తులే ఉత్సాహం నెలకొంది. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వేడుకల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీముఖలింగం పాఠశాల వంటగదికి తలుపులు, కిటికీలు

**- దాత రామసూర్యారావును అభినందించిన పాఠశాల సిబ్బంది**

**ఆలమూరు, సెప్టెంబరు 26 (వార్త):** శ్రీముఖలింగంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగదికి కలుపులు, కిటికీలు ఏర్పాటు చేయించారు. కొంతకాలంగా వంటగది మరమ్మతులకు గురై తలుపులు, కిటికీలు లేకపోవడంతో వంట సిబ్బంది, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంటగది తెరచి ఉంటలంతో పురుగులు, పాములు, కుక్కలు లోపలికి ప్రవేశిస్తుండటంతో విద్యార్థుల భోజనం తయారు చేయడం ఇబ్బందికరంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన విశాఖత కమ్యూనికేషన్ సీఈ, శ్రీముఖలింగం పంచాయతీ సర్పంచ్ అధ్యక్షు డు సూర రామసూర్యారావు స్పందించి రూ.20 వేలతో వంటగదికి అవసరమైన తలుపులు, కిటికీలను ఏర్పాటు చేయించారు. సూర రామసూర్యారావును ప్రధానోపాధ్యాయుల చింతాల సత్యనారాయణ, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీముఖలింగేశ్వర దేవస్థానం అర్చక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు నాయుడు గారి రాజశేఖర్, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది పాల్గొన్నారు.

## నీలాపుపుట్టుగలో నీటి సౌకర్యం కల్పించాలి

**ఇచ్చాపురం, సెప్టెంబరు 26 (వార్త):** నీలాపుపుట్టుగలో సుమారు 150 కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, గడప గడపకు కొళాయి ఏర్పాటు చేయాలని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాది శ్యామప్రసాద్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను ప్రాంతాన్ని సందర్శించి ప్రజలు ఇబ్బందులు, వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నారు. సందింపత అధికారుల దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. నీలపుపుట్టుగ గ్రామ పెద్దలు నీలాపు మోహనరావు, వైస్ ప్రెసిడెంట్ నీలాపు. కృష్ణమూర్తి (నాయుడు), గజ్జు శంకర్, వైసీపీ నాయకులు ఉప్పాడ దుర్గారావు, నీలాపు ధర్మరావు, జోగారావు, మోహనరావు, పరంబు, తేజేశ్వరరావు, తారకేశ్వ, నెయ్యల గంపయ్య, ఉప్పాడ పరిశుక్ష తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

# సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- పల్లెల్లో మౌలిక సౌదుపాయాలు కల్పిస్తున్నాం**

**- పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష**

**మందస, సెప్టెంబరు 26(వార్త):** సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పల్లెల్లో మౌలిక సౌదుపాయాలు కల్పిస్తున్నామని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష అన్నారు. సర్సంగపురం, దున్నపూరుగురులో పలు అభివృద్ధి పనులను శనివారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎంఎల్ఏ శిరీష మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ సంక్షేమ పథకాలు, దరఖాస్తులు, ఇతర అవసరాల కోసం సచివాలయ సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సిబ్బంది సకాలంలో సౌందింపు సేవలు అందించాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రాథమిక వైద్య సేవలు స్థానికంగానే అభిస్తాయని, వైద్య సిబ్బంది ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎంపీ నధులతో పార్టాలు చేసిన పవర్ టీరు నిర్వహణను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించి, తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. సర్సంగపురం పంచాయతీ పరిధిలో కొత్తగా పార్టాలు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ను ప్రారంభించారు. ఈ క్లినిక్ ద్వారా అభిస్తే సేవలపై గ్రామస్థులకు మక్కువ అనూహన కల్పించాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశించారు. దున్నపూరుగురులో రూ.56 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామ సచివాలయం రూ. 43 లక్షల వ్యయంతో నిర్మాణం, రులు, ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ మండల మండల అధ్యక్ష, కార్యదర్శులు, విలేజ్ హెల్త్ క్లినిక్ రూ.10 లక్షల అంచనాతో నిర్మాణం, తాగు నీటి పవర్ బోరు ఎస్సీకి కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక ప్రజలు ఎంపీ లాడ్స్ నిధులు రూ.3లక్షలతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధికా పాల్గొన్నారు.

# అంధకారంలో తాళభద్ర

**-వీధి లైట్లు కోసం ఎదురుచూపులు -ఉప్పరపేట రహదారిపై అవస్థలు**

**- ఈ నెల 15 నుంచి వెలగని దీపాలు - సచివాలయం, మున్సిపాలిటీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదంటున్న గ్రామస్తులు**

**పలాస, సెప్టెంబరు 26 (వార్త):** తాళభద్ర నుంచి నీలావురం కాలనీకి వెళ్లే మార్గంలోని ఉప్పరపేట రహదారి చీకటియయంగా మారింది. ఈ నెల 15నుంచి ఈ ప్రాంతంలోని స్ట్రీట్ లైట్లు వెలగ డం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీంతో రాత్రి వేళల్లో రహదారిపై రాకపోకలు సాగించే ప్రజలు భీతి గల అర్థమైన అభద్రత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు ఎక్సైజ్ సీఐ కె.కృష్ణస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. పీటిని లాటరీ పద్ధతిలో కేటాయిం చనున్నట్లు పేర్కొన్నారు. పాతపట్నం మండలంలో 1, సారవకోట మండలంలో 2 షాపులు ఉన్నాయని ఒక్కో దుకాణానికి వార్షిక లిక్విడ్ ఎక్సైజ్ టాక్స్ రూ.71,50,000, పర్మిట్ రూమ్ అర్ఖలీ రూ. 7,50,000 గాను నిర్ణయించట్లు, దరఖాస్తుదారులు తిరిగి చెల్లించబడని అప్లికేషన్ ఫీజు 3 లక్షలతో పాటు ప్రాసెసింగ్ ఫీజు పేయి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్, హైబ్రిడ్ లేదా ఆఫ్‌లైన్ విధానాలలో నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుల సమర్పణకు అక్టోబర్ 15 తేదీ రాత్రి 12 గంటల వరకు ఉంటుందని, అక్టోబర్ 3న పరిశీలన చేసి, అక్టోబర్ 5వ తేదీ ఉదయం 8 గంటలకు క్రీతాకుళంలోని అర్బన్ కాలేజ్ రోడ్‌లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీసి విజేతలను ఎంపిక చేస్తారన్నారు. అర్హతగల అభ్యర్థులు ఈ గడువులోగా దరఖాస్తు చేసుకొని తమ అవకాశాన్ని వినియోగించుకోవాలని, పూర్తి వివరాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# టిడ్కో ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

**- లబ్ధిదారులకు త్వరగా అందించడమే లక్ష్యం - ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, సెప్టెంబర్ 26 వార్త:** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అధికారులను ఆదేశించారు. శనివారం టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రాంతాన్ని ఆమె సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల్లో ఎక్కడైనా సమస్యలు, జాప్యానికి కారణమయ్యే అంశాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని, పనులను వేగవంతం చేయడంతో పాటు నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని చెప్పారు.కార్యక్రమంలో పలాస కూటమి నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో నైపుణ్యాలు పెంచుకోవాలి

**సరవన్నపేట, సెప్టెంబరు 26 (వార్త):** పాఠ్యాంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు ఉపాధ్యాయులు నూతన బోధన మెలకువలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డీఈవో విజయకుమారి అన్నారు. మదపం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించే సమయంలో విద్యార్థులు అనేక పెరిగేల బోధన పద్ధతులను అనుసరించాలని ఆమె సూచించారు. కేవలం పాఠ్యాంశాలను వివరించడమే కాకుండా, విద్యార్థులను భోధనలో భాగస్వాములను చేస్తూ వారికి సులభగా అర్థమయ్యే విధంగా ఉదాహరణలతో బోధించాలని పేర్కొన్నారు. విద్యార్థుల అర్థమైన స్థాయిని గుర్తించి అందుకు అనుగుణంగా బోధనలో మార్పులు చేసుకోవాలని విజయకుమారి సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అధ్యాపన క్షేత్ర ద్వారా నూతన విధానాలను తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంతోమంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# శ్వాసలో మార్పు కనిపిస్తే.. అప్రమత్తం కావాలి

**-ఊపిరితిత్తుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు**

**-కాలుష్యం.. ధూమపానంతో ముప్పు**

**పలాస, సెప్టెంబరు 26 (వార్త):** ఊపిరితిత్తుల ఆరోగ్యంపైనా ప్రజలు శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ పైదర్వరు, ఊపిరితిత్తుల నిపుణుడు డాక్టర్ పాన్నాల రామ్‌నరేష్ సూచించారు. బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు శ్వాసకోశ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, శ్వాసలో రాబుమేనుకునే అసౌకారత మార్పులను తొలిదశలోనే గుర్తిస్తే అనేక వ్యాధులను నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సంం ర్భంగా జరిగిన కలిసికట్టు ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన కల్పించాల్సిన అవశ్యకతను వివరించారు. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, వాహనాల పొగ, వాయు కాలుష్యం, దుమ్ము, ధూళి.. ఊపిరితిత్తుల పై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ముఖ్యం గా పొగాకు వినియోగం, ధూమపానం శ్వాసకోశ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. చిన్నారులే తరచూ జలుబు, దగ్గు, జ్వరం, శ్వాస తీసుకునే సమయంలో గురక వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. సకాలంలో వైద్యులచే తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాల మెరుగుదలకు శిక్షణ

**జలమూరు, సెప్టెంబరు 26 (వార్త):** ఉపాధ్యాయుల విద్య ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో-2 ఎం.వి.ఆర్.ఎస్. ప్రసాదరావు తెలిపారు. శనివారం తిమదాల జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు..విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా విద్యా ఫలితాలను మెరుగు పరచవచ్చని పేర్కొన్నారు. క్లస్టర్ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాలు ఉపాధ్యాయులకు పరస్పర అనుభవాలను పంచుకునేందుకు, బోధనలో ఎదురయ్యే సమస్యలపై చర్చించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి రూ.19 కోట్లు మభ్యపెట్టే ప్రకటన

**ఆర్పూరం, సెప్టెంబరు 26(వార్త):** ఆర్పూరం మున్సిపాలిటీకి సీఎం చంద్రబాబు రూ.19 కోట్లు మంజూరు చేశారని ప్రకటించ డం.. ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమని ప్రైమ్రరీపీ నాయకులు డాక్టర్ ఉలాల కోరంరాం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పేరుతో, అంకెల గారడీతో ప్రజలను మోసం చేసేందుకు స్వార్థపూరితంగానే అక్షేపించారు.ఈ కూటమి నాయకులు అబద్ధపు వాగ్దానాలు నమ్మి మరల ప్రజలు మోసపో యేయుకు సిద్ధంగా లేరని, గడచిన రెండున్నర సంవత్సరాలుగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెన్షన్ పేరుతో చేస్తున్న మోసాన్ని ప్రజలు నిశి తంగా గమనిస్తున్నారన్నారు. ప్రైమ్రరీ ప్రభుత్వానికి, కూటమి పాలన మధ్య తేడాను ప్రజలు ఇప్పటికే గుర్తించారన్నారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం జగన్ ప్రభుత్వ హయాంలోనే జరిగిం దన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు.

## శ్రీకాకుళం

### పాతపట్నం జూ.కళాశాలలో 'అభయం'

**పాతపట్నం, సెప్టెంబరు 26(వార్త):** పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సీఐ కె.వెంకటరావు ఆధ్వర్యంలో 'అభయం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఇంటర్నేషనల్ ప్రభుత్వ, ప్రైవేటు సంపన్నులకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు (డ్రగ్స్) సంస్కృతి సమాజానికి, యువత భవిష్యత్తుకు ఎంతో ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉంటూ లక్ష్యతో సమాజానికి ఉపయోగపడాలని తెలియజేయాలని కోరారు. రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### దుర్గామాతా నవరాత్రులకు శుభంరాట

**మందస, సెప్టెంబరు 26(వార్త):** బాలిగాం జంక్షన్‌లోని హరిపురం బస్టాండ్‌లో శ్రీదుర్గామాతా నవరాత్రుల పూజా మహోత్సవాలకు శనివారం శుభారంభం చేశారు. దుర్గామాత నవరాత్రులు అక్టోబరు 11నుంచి 2వరకు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 30న సోములయ్య ఉద్యోగ విరమణ సభ

**-వనవాసి అక్షర కెరటాలు పుస్తకావిష్కరణ**

**మందస, సెప్టెంబరు 26(వార్త):** ప్రముఖ కవి, రచయిత సనవ సోములయ్య ఉద్యోగ విరమణ సభ తనిలి 30న నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కొండదావుర్లి పంచాయతీలో కిల్లీయిలలోనే జీటీబ్యు ఎకెపాన్ స్కూలులోని పే సెంటర్, స్కూల్ కాంప్లెక్స్ 30వ బుధవారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఉద్యోగ విరమణ, అభినందన సభ కవిత సంపుటి-పాటలు పుస్తకాన్ని కురుని నిర్వాహిత పాలాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిన్న కృష్ణ య్య ఆవిష్కరిస్తారని, పుస్తకాన్ని రచయిత మామిడి కోదండరావు సమీక్షిస్తారన్నారు. కార్యక్రమాన్ని విజయపంతం చేయాలని వారు కోరారు.

### ఏరియా హాస్పిటల్‌లో సిబ్బంది నిరసన

**సరవన్నపేట, సెప్టెంబరు 26 (వార్త):** సరవన్నపేట ఏరియా హాస్పిటల్‌లో పని చేస్తున్న ఆపరేటర్లెంగ్, కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది శనివారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. పనికి అనుగుణంగా వేతనాలు చెల్లించాలని, ప్రస్తుత వేతనాల్లో మార్పులు చేసి జీఓకి తాలీ అందజేయాలని సిబ్బంది డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఆపరేటర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న తమను రెగులర్ చేయాలని కోరారు. తమ డిమాండ్లను అధికారులు, ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

### ముంపు పాలాలను పరిశీలించిన జేడీ

**సంతకవిటి/మ్మి, సెప్టెంబరు 26 (వార్త):** భోరుభద్ర, కాల్లివాడు, లక్ష్మీపురం, మేఘవరం, మరువాడ, పాతమేఘవరం, ఆర్. సున్నపల్లి, ఎం.సున్నపల్లి, పదిరిత్తాడ, కోటవూడు, పోతునాయుడుపేట, పాలానాయుడుపేట, నౌపడ, సీతానగరం మొదలగు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధ్యక్ష జేడీ పై.వి.మురళీకృష్ణ పర్యటించి ముంపు ప్రభావిత పంటలను పరిశీలించారు. ముంపునీటిని త్వరగా తొలించి బ్యూర్ దోస్ ఎరువు వేసుకోవాలని సూచించారు. పంటనష్టం అంచనాలను ఏపీఏఐఎంస్ ఆప్షికేషన్ ద్వారా త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి రాజాపేట అప్పారావు, వ్యవసాయ విస్తరణాధికారి గొండు శ్రీధర్, టీడీపీ మండల అధ్యక్షుడు నాగు సురూపర్ రెడ్డి, టీడీపీ సెల్ కార్యదర్శి దుబాన రమణా రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్ సూరాల ధనరాజు, వీఏవిలు లోళ్ల సుధీరు, కూన శశిభూషణరావు, గన్నీ భీమారెడ్డి, దాసరి ఆయన్న, బాకి స్వేచ్ఛారెడ్డి, సంకటి ఆనందరావు, పొన్నాల వృదులు, చింతాల రత్నారావు, మాజీ సర్పంచులు దుబాన కృష్ణ అధ్యక్షురుడు రైతులు దిదవన దువాకోర్ రెడ్డి వారిదేవు కృష్ణ, నీలాపు దాలయ్య బుడ్డెపు తేజ, సాపెబకిం హేమంత నౌపడ, చెల్లాపి బాల్జీ, బాల రాజాస్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ముంపు పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

- సంతబొమ్మాలి మండలంలో 7,800 ఎకరాలు ముంపునకు గురైనట్లు గుర్తింపు
- మూలపేట పోర్టు రహదారి నిర్మాణంతో నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడిందని ఆరోపణ
- రైతులకు తక్షణ ఆర్థిక సాయం, విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్

**సంతబొమ్మాలి, సెప్టెంబరు 26 (వార్త):** తుఫాన్ ప్రభావంతో ముంపునకు గురైన పంట పొలాలను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సనపల అన్నాజీ రావు, టెక్కలి నియోజకవర్గ కోఆర్డినేటర్ కోత మధుసూదనరావు శనివారం పరిశీలించారు. సంతబొమ్మాలి మండలంలోని కోటపాడు, కొత్తూరు, వర్షితాబాద్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు పర్యటించి ముంపు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు 7,800 ఎకరాల పొలాలు ముంపునకు గురైనట్లు గుర్తించినట్లు నాయకులు తెలిపారు. పొలాల్లో నీరు నిలిచివేసరంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, ముంపునకు గల కారణాలను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. మూలపేట పోర్టు నిర్మాణంలో భాగంగా సుమారు 100 మీటర్ల రహదారి నిర్మాణం చేపట్టడం, వరద నీరు సముద్రంలోకి వెళ్లే మార్గంలో అడ్డంకి ఏర్పడటమే ముంపునకు ప్రధాన కారణమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఏడు మండలాల నుంచి వచ్చే వరద నీరు గతంలో సహజంగా సముద్రంలోకి వెళ్లిపోయేదని, ప్రస్తుతం రహదారి నిర్మాణం కారణంగా నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పంట పొలాల్లోకి నీరు చేరుతోందని తెలిపారు. పంట పొలాలకు మరింత నష్టం కలగకుండా నీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ముంపు సమస్య తాత్కాలిక పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ముంపు కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు తిరిగి సాగు చేసుకుని నేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అధికారులు పూర్తిస్థాయిలో అంచనా వేసి అర్హులైన రైతులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ చర్యలనాలో కాంగ్రెస్ నాయకులు కోట శంకర్ ప్రసాద్, గొంటి రామారావు, రామకృష్ణ, తెలిపారు.

## జగన్నాథం కుటుంబాన్ని పరామర్శించిన వజ్జ

**పలస, సెప్టెంబరు 26 (వార్త):** ఇటీవల మృతి చెందిన పలసకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కొండల జగన్నాథం కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ వైస్రెడ్డి వజ్జ బాబూరావు శనివారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో విజాంత ప్రిన్సిపాల్ మజ్జి ఉన్నయ్య, న్యాయవాది ధర్మారావు, యువ్రాజ్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు వెంటనే పరిహారం ఇవ్వాలి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 26 (వార్త):** పురుషోత్తపురం, ఆరు వార్డులో వర్షానికి పాడై కూలిన ఇళ్లను ప్రైస్రీస్టీ నియోజకవర్గ సమన్వయ కర్త సాధి శ్యాంప్రసాద్ రెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి, రెడ్డిమ్మ అధికారితో మాట్లాడి వెంటనే నిబ్బంధిని ఆయా కుటుంబాల వద్దకు పంపించి నష్టం అంచనా వేసి ప్రభుత్వ సహాయం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పురుషోత్తపురంలో వర్షంలో ప్రయాణం చేస్తూ ప్రమాదానికి గురై మరణించిన సింహాచలం కుటుంబాన్ని పరామర్శించారు. ఇచ్ఛాపురం బాలికల వెలశాలలో ఏర్పాటు చేసిన తుపాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ మోటార్ పాడవటంతో నీటి సరఫరాకు ఇబ్బంది తందని వెప్పారు. కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, సంతోష్, తిరుపతి, కోలి, గాంధీ తదితరులు ఉన్నారు.

## ఐసీడీఎస్ పీవోగా శ్రీలత



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 26 (వార్త):** ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్గా టి.శ్రీలత బాధ్యతలు స్వీకరించారు. ఆమె కాకినాడ జిల్లా తుని నుంచి ఇక్కడకి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేసిన పీవో రాజేష్ అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగి పుట్టుగ బదిలీఏ ప్రాంతానికి బదిలీ పై వెళ్లారు. పీవోకు సూపర్వైజర్లు సీంచేతి, వల్లపి తదితరులు స్వాగతం పలికారు.

## తుఫాన్ ప్రాంతాల్లో జేసీ, ఏడీ పర్యటన

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 26 (వార్త):** అర్బల్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫాల్గూన్ అహమద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పంథా పర్యటించారు. ఇచ్ఛాపురంలో భీమసాగరం గెడ్డ నుంచి వచ్చిన వరద నీరితో రక్త కన్న పరిసర ప్రాంతంలో సుమారు 220 ఎకరాల్లో పంట నీట మునిగిపోయింది. దీంతో ఆ పొలాలను పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. అగ్రికల్చర్ ఆఫీసర్ అజయ్కుమార్, ఐరిగేషన్ ఏఈ పాల్గొన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీవో ప్రభాకరరావు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై సామాజికవేత్త మల్లేశ్వరరావు ఆందోళన

- సకాలంలో తాగునీరందించాలని డిమాండ్

**నరసన్నపేట, సెప్టెంబరు 26 (వార్త):** నరసన్నపేటలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిపై సామాజికవేత్త, ఉత్తరాంధ్ర నెరవుల పరిరక్షణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు యాళ్ల మల్లేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజ లకు కనీస అవసరమైన తాగునీరు కూడా సకాలంలో అందకపోవడంపై ఆయన స్థానిక పాలన, ప్రజాప్రతినిధుల తీరును ప్రశ్నించారు. నరసన్నపేటను అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్న నాయకులు, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యతను కూడా నిర్వర్తించలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో ఏర్పడుతున్న ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం చూపేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- నరసన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సేవా సంకల్ప్ అభియాన్
- ఉచిత వైద్య శిబిరం, వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, రక్తదాన శిబిరం
- వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపు

**నరసన్నపేట, సెప్టెంబరు 26 (వార్త):** ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా నరసన్నపేట ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో శనివారం ఉచిత వైద్య శిబిరం, రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఉచిత వైద్య పరీక్షలు, వైద్యుల సలహాలు, అవసరమైన మందులను అందించడం జరుగుతోందని తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యులు రోగులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడపా చంద్రశేఖర్, మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పీఏసీఎస్ వైస్చైర్మన్ భార్యరావు, నరసన్నపేట పంతశ్రీరావు డిప్టిబ్యాక్టీరీ కమిటీ వైస్చైర్మన్ శమ్మ చంద్రశేఖర్, రాష్ట్ర కరింగ్ వైశ్య కార్పొరేషన్ వైస్చైర్మన్ జామి వెంకట్రావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు రామారావు, క్లస్టర్ ఇన్చార్జి రాచాల కృష్ణారావు, యూనిట్ ఇన్చార్జులు పీస్ కృష్ణ, శిమ్మ జగన్నాథం, కోరాడ రామచంద్రరావు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి బలగ భారతి, ఏఎంసీ వైస్చైర్మన్ ప్రతినిధి పాగోటి అప్పలనాయుడు, మాజీ ఉప సర్పంచ్ సాపనపల్లి కృష్ణజాలు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బోయిన నరేష్, పీఏసీఎస్ డైరెక్టర్ సరవల్లి మధు, టీఎస్పీఎస్ ఎస్ జయలక్ష్మి, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ పదవికి న్యాయం చేస్తా

- జిల్లా వైసీపీ ఉపాధ్యక్షునిగా నియమితుడైన పైల దేవదాస్ రెడ్డి

**సోంపేట, సెప్టెంబరు 27(వార్త):** పార్టీ అధిష్ఠానం తనపై ఎంతో విశ్వాసంతో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షునిగా నియమించిన నేపథ్యంలో ఆ పదవికి తగిన విధంగా న్యాయం చేస్తానని మాజీ ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి పేర్కొన్నారు. కంచిలి ఎంపీపీగా గత చిన బడ్జెట్ అందర సమన్వయంతో మండల అభివృద్ధికి ఒకవైపు కృషి చేస్తూ మరోవైపు పార్టీ పటిష్టతకు అందర సహకారంతో కృషి చేసానని తెలిపారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆశయాలకు అనుగుణంగా బక్కంగా రాసున్న ఎన్నికల్లో పార్టీ సంపూర్ణ విజయం నిమిత్తం కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ గురుకులంలో వసతుల పరిశీలన

అక్కుపల్లిలోని బీసీ సంక్షేమ గురు కుల పాఠశాల (బాలుర)ను సందర్శించిన బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు

- విద్య, వసతి, భోజనం, మౌలిక సదుపాయాలపై ఆరా

**పలస, సెప్టెంబరు 26 (వార్త):** అక్కుపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు)ను బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు శనివారం సందర్శించారు. గురుకులంలో విద్యార్థులకు అందుతున్న విద్య, భోజన, వసతి, భోజన సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులపై వారు సూక్ష్మగ్రహ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలిసి విద్యార్థుల దైనందిన అవసరాలు, విద్యా ప్రమాణాలు, వసతుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన అదనపు సదుపాయాలపై ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో దరువుతున్న విద్యార్థుల సమస్యలను శ్రేష్ఠ స్థాయిలో తెలుసుకుని, అవసరమైన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంకు కృషి చేస్తామని వారు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా వసతుల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్కోజు ధర్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిల వెంకటరావు, పట్టణపాకాలూరు మండల ఓబీసీ అధ్యక్షుడు బమ్మిన సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు మాకుపల్లి లోకనాథం, ప్రధాన కార్యదర్శి దొళ్లర జయరావు, పలస పట్టణ ఉపాధ్యక్షుడు బూర్ల కోటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షుడు మరడ మనోజ్, బత్తిని పాపారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటరావుదొర జన్మదిన వేడుకలు

**పలస, సెప్టెంబరు 26 (వార్త):** వైసీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొర అభిమానులు, వివిధ హోదాల్లో ఉన్న రాజకీయ ప్రముఖులు, శిష్యులు, వైద్యులు, కుటుంబ సభ్యులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ హనుమంతు వెంకటరావు దొర తనకి కాకుండా పలువురికి పెద్దగా, గురువుగా, మార్గదర్శకుడిగా నిలిచారని చెప్పారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తన అనుభవంతో ఇతరులకు దిశానిర్దేశం చేయడం ఆయన ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా దొర కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సాయి బాబా మందిరం, లలిత చారిటబుల్ ట్రస్ట్‌లో ఉన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. జన్మదిన వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు తెలిపారు. అభిమానులు, శిష్యులు, రాజకీయ ప్రముఖులు, వైద్యులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు.

## పాలాల్లో నిలిచిన వర్షపు నీరు

- మూడు రోజులుగా నీటిలోనే పలు పంటలు
- నీరు బయటకు వెళ్లక ఇబ్బందులు పడుతున్న రైతులు
- అధికారులు చొరవ చూపి నీటి మళ్లింపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

**నరసన్నపేట, సెప్టెంబరు 26 (వార్త):** జిల్లా పంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పలు పంట పొలాలు నీట మునిగాయి. వర్షం తగ్గినప్పటికీ పొలాల్లో చేరిన నీరు బయటకు వెళ్లకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికీ సాగు చేసిన పంటలు నీట ముంపునకు గురికావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, నీరు త్వరగా బయటకు వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## వృత్తి విద్యార్థులకు ఎక్స్‌పోజర్ సందర్శన

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 26 (వార్త):** వృత్తి విద్యా విద్యార్థులు విద్యా పర్యటనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంప్యూటర్ రంగానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, తన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపై వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులు కంప్యూటర్ ఆప్షన్స్, ఎం ఎస్ ఆఫీస్,డిజిటల్ డాక్యుమెంటేషన్, డేటా ఎంట్రీ, ఇంటర్నెట్ వినియోగం, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై ప్రాక్టికల్ పద్ధతిలో పాల్గొన్నారు. కళాశాలలోని వివిధ విభాగాలు, కంప్యూటర్ ల్యాబ్‌లను సందర్శించి అక్కడి పని విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సూర్యారావు, ఫస్ట్ అసిస్టెంట్ జయలక్ష్మి , వాకేషనల్ ట్రైనర్స్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.

Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546